సిద్ధిపేట, మార్చి 1: స్థానిక లలితకళా సమితివారి ద్వితీయ చిత్రకళా ప్రదర్శనానికి మంత్రి శ్రీ ఎం. ఆర్. ఆప్పారావుగారు ప్రారంభోత్సవం చేస్తూ, నాల్గవ ప్రణాళికలో ప్రతి ప్రాథమిక పాఠశాలకు వదివేల రూపాయలతో భవనం కట్టించే ఏర్పాటు జరగుతుందని చెప్పారు. సభకు శ్రీ పి. వి. రాజేశ్వరరావు అధ్యక్షతవహించారు. సమితి ఉపాధ్యక్షులు శ్రీ హరిపురం వెంకట్రామయ్య స్వాగతం పలికారు. సమితి అధ్యక్షులు శ్రీ కె. రాజయ్య స్వాగతవక్తృత్వం సమర్పించారు. ఈ ప్రదర్శనానికి రాష్ట్రంలోని అన్నిప్రాంతాలనుంచి 435 చిత్రాలు వచ్చాయని, వాటిలో 225 చిత్రాలు, శిల్పాలు ఎన్నిక చేసి ప్రదర్శనాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. బహుమతి ప్రదానం తర్వాత స్థానిక విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనాలు జరిగాయి.

లలితకళాసమితి నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ బాలల, యువ చిత్రకారుల, ద్వితీయ కళాప్రదర్శనం పోటీ ఫలితాలు ఇవి:—

యువ చిత్రకారులు: శ్రీ కె. శేషగిరిరావు హైదరాబాదు. స్టిల్‌లైఫ్ ఉత్తమచిత్రము; శ్రీ వై. బాలయ్య, తంజావూరు. హ్యూమిలి ప్రథమ బహుమతి: శ్రీ కె. బాలరత్నము, సిద్ధిపేట, సిల్క్‌స్క్రీన్ ప్రథమ బహుమతి; శ్రీ కె. నర్సారెడ్డి, హైదరాబాదు, రోటిఫూట్, ప్రథమ బహుమతి. శ్రీ సురేందర్‌రాయ్, హైదరాబాదు, గర్ల్ ఫ్రెండ్, ప్రథమ బహుమతి: శ్రీ జి. రాజేశం, సిద్ధిపేట, ద్వితీయ బహుమతి: శ్రీ బి. ఎ. రెడ్డి, వాసికోరోడ్, నాసిక్, ద్వితీయ బహుమతి. శ్రీ కె. శేషయ్య, కరీంనగర్, త్రూదిఫారెస్ట్, ద్వితీయ బహుమతి; శ్రీ డి. నాగవర నరావు, గుంటూరు, తరుమధ్య తరుణి, ద్వితీయ బహుమతి; శ్రీ కె. నారాయణరెడ్డి, రాజమండ్రి, స్టిల్‌లైఫ్, శ్రీ బి. రాజరత్నము, సిద్ధిపేట, ప్రిమిటివ్ పుమన్, ప్రత్యేక బహుమతి.

వయస్సు నమునరించి ఇరువది మంది బాలలకు ప్రథమ, ద్వితీయ బహుమతులు ప్రమాణపత్రములు—ఇచ్చారు.

ఆంధ్రలోగ ప్రధాన కార్యదర్శి శ్రీ అట్టిలి అళక్ పాల్ ప్రధాన ఫిబ్రవరి 28 వ తేదీన హైదరాబాద్ వచ్చారు వారికి బేగంపేట విమానాశ్రయంలో పబ్లిక్‌రిలేషన్స్ శ్రీ శ్రీ ఎ. పి. మల్యారెడ్డి పుష్పగుచ్ఛం నెపారు

రాష్ట్ర వార్తలు

ఓ పట్ట వ్యవసాయ కళాశాల

హాస్టలు దినోత్సవ వేడుకలు

బాపట్ల, మార్చి 6: జేశంలో విశాలమైన బంజరు భూములు, లక్షలమంది కార్మికులు ఉన్నప్పటికీ త్రిలీయ ప్రణాళికను అమలుజరుపుకున్నప్పటికీ ప్రజలకు కనీసం అవసరమైన ఆహారధాన్యాలను సంపాదించుకొనలేకపోవడం నిజంగా సిగ్గుచేటు అని ఆంధ్ర లయోలా కళాశాల ప్రిన్సిపాల్ రివరెండ్ ఫాదర్ డి. గోర్డన్ స్థానిక వ్యవసాయ కళాశాల విద్యార్థుల హాస్టలు దినోత్సవ సభలో చెప్పారు. వ్యవసాయ కళాశాలలో పొందిన విజ్ఞానంతో విద్యార్థులు వ్యవసాయాభివృద్ధి పట్ల శ్రద్ధ చూపాలని విజ్ఞప్తిచేశారు.

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. బి. అప్పారావుయు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. సీనియర్ వార్డన్ ప్రొఫెసర్ ఆరి సీంరెడ్డి అందరికీ స్వాగతం చెప్పారు. హాస్టలు కార్యదర్శి శ్రీ టి. పెద్దన్నవర్మరెడ్డి వార్షిక వివేదిక సమర్పించారు. వివిధ కార్యక్రమాలలో ఉత్తములుగా ఎన్నికైన వారికి ఫాదర్ గోర్డన్ బహుమతులు పంచిపెట్టారు. వివిధ వేషాలు ఆటలపోటీలు జరిగాయి. సినీనటుడు శ్రీ రమణారెడ్డి బృందంవారి మ్యూజిక్ ప్రదర్శనం జరిగింది. పుర ప్రముఖులు, విద్యార్థులకు ఘనంగా విందు జరిగింది. జాలియర్ వార్డెన్ శ్రీ బి. వెంకటేశ్వర్లు, అభినందనాలతో ఉత్సవాలు ముగిశాయి.

గుంటూరు హిందూ కళాశాల వార్షికోత్సవం

గుంటూరు, మార్చి 6—స్థానిక హిందూ కళాశాల వార్షికోత్సవం కళాశాల పాలకవర్గం అధ్యక్షులు శ్రీ మూడవపెద్ది పానుమంతరావు అధ్యక్షతన జరిగింది.

గుంటూరుజిల్లా జడ్జి శ్రీ ఎస్. ఓబుల రెడ్డి ప్రసంగిస్తూ, నిర్విరామ కృషి ద్వారానే భారత దేశాన్ని ఉన్న స్థితికి కొనితీసుకువచ్చారు. అల్పమైన ప్రాంతీయ, వర్గ, వర్ణ, మతోద్రేకాలకు అతీతంగా వ్యవహరించాలని ఉద్బోధించారు.

కార్యదర్శి శ్రీ పోబూరు వెంకటేశ్వరరావు కళాశాల అభివృద్ధికి చేయబోవు కృషిని వివరించారు. ప్రిన్సిపాల్ శ్రీ వై. ఎస్. ఆర్. చంద్రన్ వివేదిక చదివారు. శ్రీ మన్నవ గిరిధరరావ్ గత సంవత్సరం జరిగిన కార్యక్రమాలను వివరించారు.

శ్రీమతి దొత్తిస్వామి బహుమతి ప్రదానం చేశారు. శ్రీ ఎం. వి. రమణరావు సంగీత కచేరీ జరిగింది. శ్రీ పి. సంజీవ దీక్షిత వందన సమర్పణ చేశారు.

రామక్క పేటలో అస్పృశ్యత నిర్మూలన దినోత్సవం

కాకినాడ, మార్చి 6: జిల్లా భారత సేవక్ సమాజ్, పిఠాపురం సంస్థానం సమితి సంయుక్తాధ్వర్యాన రామక్కపేట గ్రామంలో అస్పృశ్యతా నివారణ మహోత్సవ జరిగింది. గత 28 వ తేదీ ఉదయం జరిగిన పారిజాత సంక్షేమ దినోత్సవానికి సమితి అధ్యక్షుడు శ్రీ ఎం. సత్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు వి. పరసింహారావు, కె. శేషగోపం, ఫణిశాస్త్రి ప్రభృతులు ప్రసంగించారు. సంస్థాయతి అధ్యక్షుడు శ్రీ పి. ఆప్పారావు విందు చేశారు. బాలబాలికలకు పండ్లు, మిఠాయిలు పంచిపెట్టారు. (స్వ.వి.)

తణుకు పాలిటెక్నిక్ వసతిగృహం వార్షికోత్సవం

తణుకు, మార్చి 6: స్థానిక ఎస్. ఎం. వి. ఎం. పాలిటెక్నిక్ వసతిగృహం అయిదవ వార్షికోత్సవం శ్రీ కర్రి పుల్లయ్యనాయుడు అధ్యక్షతన జరిగింది. ప్రిన్సిపాల్ శ్రీ వి. జె. మోహనరాజు అతిథులను పరిచయం చేశారు. జిల్లా విద్యాధికారి శ్రీ జి. మల్లిఖార్జునరావు ప్రసంగించారు. కార్యదర్శి శ్రీ ఎం. సంతేశ్వరరావు నివేదిక సమర్పించారు.

శ్రీ పి. కోటేశ్వరరావు ఆటల పోటీలలో గెలుపొందినవారికి బహుమతి ప్రదానంచేశారు.

జూదగాండ్రకు జరిమానా

తణుకు పట్టణ పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి. మందరరావు తణుకు, వేల్పూరులలో దాడులు జరిపి 15 మంది జూదరులను అరెస్టు చేశారు. వారందరికి రెండువిధగతి మేజిస్ట్రేటుచే జరిమానాలు విధించబడినవి. (స్వ. వి.)

బస్సీ ఆసులపై కొత్త పన్నులు

బందరు రేటు పేయర్ల సంఘంవారి నిరసన

బందరు, మార్చి 1: పట్టణాలలోని వ్యవసాయేతర భూములపై పన్ను విధింపు చట్టం క్రింద ఇళ్లపైన, ఇంటి స్థలాలపన్ను విధించటం రేటు పేయర్లకు అన్యాయమని, ఇంతకు ముందే మునిసిపాలిటీ చట్టం క్రింద స్థిరాస్తులపై పన్నుల విధించటం జరుగుతూ ఉండగా, ఇప్పుడు ఈ కొత్త పన్ను విధింపు విపరీత భారం కల్గించే పద్ధతిలో ఉన్నదని, చట్టానికి వెందిన నియమ ప్రకారంలో సమర్థనీయమైన ఆక్షేపణలు, కారణాలు లోపించి యున్నందున పూర్తిగా ఈ చట్టాన్ని ఉపసంహరించుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ స్థానిక ప్రజా సంక్షేమ, రేటు పేయర్ల సంఘం నేటి సాయంత్రం బహిరంగ సభలో నిరసనగా తీర్మానించింది.

పుర మందిరంలో జరిగిన ఈ సభకు శ్రీ జి. వెంకటస్వామి (రిటైరు జిల్లా కలెక్టరు) అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు కొదాలి ఆంజనేయులు, కె. వి. మల్లికార్జునుడు, బాలిపట్నపు నరసింహమూర్తి, జేతవళ్ళు విశ్వనాథశాస్త్రి, భాగవతుల రామారావు, తాడంకి కృష్ణారావుగార్లు ప్రసంగించారు.

రైస్ మిల్లర్లు బోకు వర్తక సంఘం సమావేశం

రాజోలు, మార్చి 6: రాజోలు తాలూకా రైస్ మిల్లర్లు, బోకు వర్తకుల సంఘం సర్వసభ్య సమావేశం ఇక్కడ శ్రీ తులా సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. దొంగ వ్యాపారాన్ని పూర్తిగా నిరోధించి ఉత్పత్తి కొనుగోలు దారులకు వ్యాయం చేకూర్చులకు తీవ్ర కృషి చేయాలని నిర్ణయించారు.

ఈ సంఘానికి శ్రీ తులా సుబ్బారావు అధ్యక్షుడు. శ్రీ మంగిన గంగయ్య ఉపాధ్యక్షులు. శ్రీ వెలిది వెంకటరామారావు కార్యదర్శి. శ్రీయుతులు బిక్కిన జానకిరామయ్య, కల్యాణి బేగ్, సెంద్యాల రామసామయాశులు, మడిచర్ల సూర్యనారాయణమూర్తి, బెల్లంకొండ వెంకటరత్నం, ముప్పర్తి రామారావు, కనుమూరు సత్యనారాయణరాజు, లోగం వెంకటబాబు, రాజా సుబ్బారావు (కార్యవర్గ సభ్యులు). (స్వ. వి.)

స్వర కార పారిశ్రామిక అభివృద్ధిసంఘం సాపన

గుంటూరు, మార్చి 6: విద్యావంతులైన వర్గకారులు అభిరుచికి, నైపుణ్యానికి అనుగుణంగా పరిశ్రమలు స్థాపించడానికై గుంటూరు పట్టణ నిర్వహిత వర్గకార పారిశ్రామిక అభివృద్ధి సంఘం ఏర్పాటయింది. సంఘానికి ఈ దిగువ కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

శ్రీయుతులు పల్లపరం శివలింగారావు (అధ్యక్షుడు), మట్టుర్తి వెంకటరత్నం (ఉపాధ్యక్షుడు), లాగి వెంకటేశ్వరరావు (కార్యదర్శి), ఎం. పవని అబారి (సంయుక్త కార్యదర్శి), కె. బ్రహ్మానందం (కోశాధికారి), మరి పదిమంది సభ్యులు.

రాయవరంలో గ్రంథాలయం సాపన

రాయవరం, మార్చి 6: స్థానిక నేతాజీ యువజన మండలివారు ఒక గ్రంథాలయం నెలకొల్పారు. దానికి నేతాజీ యువజన గ్రంథాలయం అని నామకరణం చేశారు. గ్రంథాలయం స్థానమును రాయవరం సంచాయతీ సమితి వారు పూర్తి సహకారాన్ని అందజేశారు.

యువజన మండలి కృషిని శ్రీయుతులు పి. కృష్ణశాస్త్రి (బి.డి.ఓ.) పి. రామారెడ్డి, కె. వి. రాఘవులు గారలు ప్రసంశించారు.

పశ్చిమ గోదావరిజిల్లా చిన్నపరిశ్రమల సంఘం

ఏలూరు, మార్చి 4: పశ్చిమ గోదావరిజిల్లా చిన్న పరిశ్రమల సంఘం కార్యాలయం నవర్ పేటలో ఏర్పడింది. ప్రాంతీయ తాయింటు డైరెక్టరు (విజయవాడ) శ్రీ కె. వి. ఆప్పారావుకి ప్రారంభోత్సవం చేశారు. జిల్లా ముడి పదార్థాల సంఘానికి సభ్యులుగా శ్రీజి. శ్రీనివాసవారాయణ, శ్రీ ఎ. పి. సుబ్బారెడ్డి ఎన్నికైనారు.

కృష్ణాజిల్లాలో కుటుంబ నియంతణ

16 శిక్షణ కేంద్రాల నిర్వహణ

(స్వకీయ విలేఖరి)

బందరు, మార్చి 4 కృష్ణాజిల్లాలోని 16 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కుటుంబ నియంత్రణ శిక్షణ కేంద్రాలు నిర్వహించేందుకు నిర్ణయం జరిగింది. ఒక్కొక్క కేంద్రంలో 3 రోజులపాటు 40 నుండి 50 మందికి శిక్షణ ఇవ్వబడుతుంది. ఇందుకు గాను కేంద్ర ఒక్కొక్కదానికి 400రూపాయలు మంజూరు చేసి. ఇప్పటినుండి మార్చి 20 వరకు ఈ దిగువ కేంద్రాలలో నిర్వహిస్తారు.

నీలవల్లి, పమ్మరు, గూడూరు, రుద్రవరిక, పిరవల్లి, పెనుగంచిప్రోలు, పిరులపాడు, ఈ కేంద్రాలు చిన్న వైద్యాధికారి ఆధ్వర్యంలో ఉంటాయి. మల్లేశ్వరం, తిరువూరు, ముసునూరు, తెల్లదేవరపల్లి, పెదఅవుటుపల్లి, వెలగలేరు, కోడూరు, మొటూరు, చంద్రాలపాడు కేంద్రాలు పంచాయితీ సమితులు నిర్వహిస్తాయి. కృష్ణాజిల్లా ఆరోగ్య శాఖాధికారి డా. జి. వెంకటేశ్వరరావు వివరాలను తెలియజేశారు.

రాజమండ్రి ఉపాధ్యాయ కళాశాల వార్షికోత్సవం

రాజమండ్రి, మార్చి 4: రాజమండ్రిలోని ప్రభుత్వంవారి ఉపాధ్యాయ శిక్షణ కళాశాల పూర్వ విద్యార్థి దినోత్సవం కళాశాల వార్షికోత్సవం కళాశాల ప్రాంగణములో, తూర్పు గోదావరిజిల్లా కలెక్టరు శ్రీ ఆనరుల్లా సయిద్ అధ్యక్షతను జరిగింది. ఉద్యోగ విరమణ చేసిన అధ్యాపకులూ—ప్రముఖ విద్యావేత్తలూ, పౌర ప్రముఖులూ— పెక్కుమంది ఉపాధ్యాయ శిక్షణనందుతూ ఉన్న విద్యార్థి విద్యార్థులు, ఈ ఉత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

అతిథులకు చక్కని కాఫీ అల్పాహారమిందు చేశారు. వేదం—బైబిలు—ఖురాన్‌నుంచి వల్లురు పండితులు ప్రార్థన జరిపారు. ప్రిన్సిపాల్ టి. ఆర్. దీనదయాల్ స్వాగతమిచ్చారు.

వివిధ కాలక్షేపము— చరిత్ర ప్రదర్శన బహుమతి ప్రదానం జరిగాయి. (స్వ.వి.)

తిరుపతి పట్టణాభివృద్ధి: యాత్రికులకు సదుపాయాలు

మున్సిపల్ బడ్జెట్‌లో కేటాయింపులు

(స్వకీయ విలేఖరి) తిరుపతి, మార్చి 7

తిరుపతి పట్టణాభివృద్ధికీ, పౌరులకు, యాత్రికులకు సదుపాయాలు కల్పించడానికిగాను పట్టణ మున్సిపల్ బడ్జెట్‌లో రు 9 లక్షల 35 వేలు కేటాయించడమైనది

ఇటీవల చేర్మన్ శ్రీ పి. ఎస్. గురువారెడ్డి అధ్యక్షతన జరిగిన పురపాలకసంఘ సమావేశంలో కమిషనరు శ్రీ టి. రంగారావు 1964—65 సంవత్సరపు సవరింపబడిన బడ్జెట్‌ను, 1965—66 రు బడ్జెట్ అంచనాలు ప్రతిపాదించారు. సామాన్య, మరియు పెట్టుబడుల భాతాలో మొత్తం రు. 21 లక్షల మామాలడినది.

తిరుపతి రేపస్థానమునుండి రాదల 1.75 లక్షలమ తిరుపతి ధర్మపత్రమునుండి ఆలిపిరి గేటు దగ్గరవరకు, తిరుమలదారిని సిమెంటు కాంక్రీటు వేయించుటకు వినియోగించుటకు పోర్మను గురువారెడ్డి గారు చెప్పారు.

ప్రాథమికవిద్యకు 1,29,000 రు. లు; పిటిసరవరాభివృద్ధికి 40,000 రు.లు;విద్యుత్తి సమురుకొరకు 40 వేలు, మురుగుకాలువల విస్తరణకు 55 వేలు, కాంక్రీటు రోడ్డుకు గాను 160 వేలు ఖర్చుకు చూపెట్టారు. పట్టణ ఆరోగ్యాభివృద్ధి కార్యక్రమములో, ఒక ఆరోగ్యకేంద్రానికి అనుమతి యేర్పాటు చేయుటకు వనతి కల్పించారు.

ఆదాయం బూకింద్రివిధంగా చూపబడింది అస్తిపన్ను 1,63,353 రు. లు; యాత్రికుల పన్నుద్వారా 42 వేలు; వినోదపన్ను ద్వారా 2 లక్షలు; స్థానిక డ్యూటీ వగైరా 45 వేలు; వృత్తిపన్నుద్వారా 16,695; యితర ఆదాయాలద్వారా 63,100 రు. లు; తిరుపతి దేవస్థానమునుండి 175 వేలు చూపబడింది.

———:o:———

లొంగాయి, మార్చి 1: స్టేట్ బ్యాంకు అధ్యక్షుడుగా నవనీ నిరమల తేసిన శ్రీ బి. వెంకటప్పయ్యసా నే శ్రీ వి. టి. లెపాలియా పదవి స్వీకారం చేశారు.

భోగాపురం పాఠశాల

భోగాపురం, మార్చి 6: విశాఖపట్నం జిల్లా భోగాపురంలో ఉన్నత పాఠశాల భవనానికి స్థానిక కొమన సభ్యుడు శ్రీ కొమ్మూరు అప్పుడుదొర 1/5 వేల రూపాయల విలువగల అయిదు ఎకరాల భూమి విరాళంగా ఇచ్చారు. ఇదిన నిర్మాణానికి గత 25 వ తేదీన శ్రీ అప్పుడు దొర శంకుస్థాపన చేశారు. మహాత్మా గాంధి విగ్రహాన్ని శ్రీ అప్పుడుదొర ఆవిష్కరించారు.

బందరు నీటికుళాయిల ఆపరేటరు శవం

బందరు, మార్చి 5—స్థానిక వాటర్ వర్క్స్ ఆపరేటర్ ఇర్షాద్ హుస్సేన్ (వయస్సు 40) శవం విన్న మధ్యాహ్నం ఒక గోతిలో కనిపించింది. అతను డ్యూటీలో వున్నాడు. (నాల వ తేదీన ప్రచురించిన వార్తలో డ్యూటీకి రావలసిన సమయానికి రానందున అని వుంది. అది సరికాదు—సం.) అ తర్వాత డ్యూటీ చేయవలసినతను వచ్చినప్పుడు శ్రీ హుస్సేన్ కనిపించనందున, ఇంటిదగ్గరకూడా కనిపించనందున, గాలింపు చేయగా ఒక గోతిలో శవం కనిపించింది. పోలీసు దర్యాప్తు సాగుతున్నది. (స్వ. వి.)

ఎం. రామచందర్

విజయవాడ, మార్చి 6 గుంటూరులోని ఎళుత్తు అనరల్ అస్పత్రిలో పని వ్యాధుల చికిత్స విభాగం పదానాధికారి డాక్టర్ ఎం. రామచందర్ పిడాది పాటు సిడ్నీ (ఆస్ట్రేలియా)లో క్షయ సంబంధ శిక్షణ పొందడానికి గత 26వ తేదీన న్యూఢిల్లీ వెళ్లడానికై గత 26వ తేదీన న్యూఢిల్లీ వెళ్లారు.

** దినఫలం **

8 3 1965 సోమవారం

శక వర్షం 1886 ఫాల్గుణ మాసం 17

మేషం

(అశ్వి, భర, కృ 1 పా)

వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు సంతృప్తికరంగా నెరవేరతాయి. వృత్తిలో పోటీవారిలో పోటీ పెరిగినా, దానివల్ల మీకు కలిగే నష్టం యేమీ ఉండదు. సాహిత్య కళా రంగాల్లో మీ కృషికి అవకాశాలు లభించే సూచనలు ఉన్నాయి. భరణీనక్షత్ర జాతకులుమాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృషభం

(కృ 2 3, 4 పా. రోహి మృ 1, 2 పా)

వృత్తివ్యాపారాల్లో వ్యవహారాలు వాతావరణం యేర్పడుతుంది. మీతో వ్యవహారాల్లో నష్టం రావచ్చును. ఉద్యోగంలో యితరులు మీవ పైరలాటులకు కూడా మీరే బాధ్యతవహించవలసిన పరిస్థితి యేర్పడుతుంది. మృగశిర నక్షత్ర జాతకులు మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మిథునం

(మృ 3, 4పా, ఆర్ద్ర, పునర్ 1,2,3, పా)

అన్ని వ్యవహారాల్లో మీ పామర్థ్యమువలన అనుకూలతను సాధించగలరు. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారంకంటే మీరు స్వతంత్రంగా చేసే వ్యాపారాలు ప్రాధాన్యకరంగా ఉంటాయి. సంతానానికి శుభ్య సంతోషాలు లభిస్తాయి. ఆర్ద్రానక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

కర్కాటకం

(పునర్ 4 పా పుష్య, ఆశ్లే 4)

వృత్తివ్యాపారాల్లో విశేషమైన ఫలితాన్ని ఆశించడానికి అవకాశంలేదు. మీరు స్వతంత్రంగా చేసే వ్యాపారాలకంటే భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. కోర్టు వ్యవహారాలు బాగా ఉంటాయి. పుష్యనక్షత్ర జాతకులు మాత్రం అనుకూలంగా ఉండకపోవచ్చును.

సింహం

(మఘ, పూర్వ, ఉత్తర 1 పా)

వ్యాపార విస్తరణ ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వృత్తిలో మీకు మున్ముందు లాభించగల మార్ప

"కంపెనీల ఆదాయంపై పన్నుల మార్పు అవసరం"

కేంద్ర ప్రభుత్వానికి భారత పారిశ్రామిక వాణిజ్య మండలుల సమాఖ్య విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 7: దేశంలో పెట్టుబడుల మార్కెట్‌ను పునరుద్ధరించడానికై కంపెనీలపై పన్నులు విధించే ఏర్పాట్లను సవరించాలని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారికి భారత పారిశ్రామిక వాణిజ్య మండలుల సమాఖ్య కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

1955—66 బడ్జెట్ ప్రతిపాదనలపై తన కార్యవర్గం ఒక పత్రిక ప్రకటన చేస్తూ, పెట్టుబడిపై తగినంత రాబడి పొందడానికి పెట్టుబడిదారుకు అవకాశం కలుగనియక పోవడంవల్లనే పెట్టుబడి మార్కెట్ తగ్గి పోతున్నదని పేర్కొన్నది.

దీనికి పరిహారంగా డివిడెండు పన్ను మొత్తం పెట్టుబడి ఆదాయంపై పన్ను, బోనస్ షేరులపై పన్ను, సర్‌టాక్స్, పట్టణ ప్రాంతాల ఆస్తులపై పన్ను మొత్తం పాక్షికంగానైనా రద్దుచేయాలని కోరింది.

పన్ను ఋణపత్రాల మంజూరు పథకాన్ని పునరించాలని కూడా కోరింది.

క్షీణించిన ఆదాయం, అనార్జిత ఆదాయం మధ్య విచక్షణ తొలగించాలని సూచించింది.

ప్రభుత్వ ఋణపత్రాలపై పెట్టుబడుల నుండి లభించే ఆదాయం అర్జితం గానూ, షేరులపై పెట్టుబడుల నుండి లభించే మొత్తం అనార్జితంగాను భావించ బడుతున్నది.

50 మైళ్ళ పాదయాత్ర

అలహాబాద్, మార్చి 5: నిగ్రో ఓటు హక్కుల ఉద్యమంపట్ల ప్రభుత్వ దృక్పథాన్ని మార్చివేయడం కొరకు నీగ్రో వాయకుడు శ్రీ మార్టిన్ లూథర్‌కింగ్ 50 మైళ్లు అలబామా నుంచి, రాష్ట్ర రాజధాని మాంట్‌గోమెరీకి పాదయాత్ర చేయాలని నిర్ణయించుకున్నారు.

డాక్టర్ కృష్ణారావు ప్రసంగం

[1 వ పేజీ తరువాయి]

అవసరమైతే సవరించి ప్రతి దేవస్థానం అక్కడికి వచ్చే యాత్రికులు, ముఖ్యంగా స్త్రీలు పిల్లలకైనా అస్పత్రులు ఏర్పాటు చేయవచ్చు, నిర్వహించ వచ్చు, లేక అటువంటి కృషి చేస్తూన్న వ్యక్తులకు సంస్థలకు ఆర్థికసహాయం అందవచ్చునని సూచించారు. ఈ విషయంలో అన్నవరం సత్యనారాయణ దేవస్థానం వారు కుష్ఠురోగ అస్పత్రిని నిర్వహిస్తున్నందులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

డా॥ కృష్ణారావు తమ ప్రసంగంలో "ఒకదేశం యొక్క ఆరోగ్యస్థాయి పెంచటం అంటే కేవలం వ్యాధి నివారణకాదు. అంతకన్న ముఖ్యమయింది వ్యాధి రాకుండాచేయటం. వ్యాధి నివారణ కృషి అవసరమే అయినా ప్రజారోగ్య దృక్పథం ఆరోగ్య విద్యాదృష్టి ఈ కాలంలో ఎంతైనా అవసరం. శారీరక మానసిక ఆరోగ్యం సాధించటానికి పరిశుభ్రము, పుష్టిగల ఆహారం అవసరం. బీదరికం విస్తృతంగా ఉంటే ఇటువంటి ఆరోగ్యం ఉండటం కష్టం. దానికి తోడు అవిద్య, నిరుద్యోగం ఉన్నప్పుడు భారత దేశంలో ప్రజారోగ్య అభివృద్ధి అసాధ్యం. ప్రణాళికా నిర్వహణలో జాతీయ పథకాల ప్రాధాన్యాల నిర్వహణలో మొదటి మూడు ప్రణాళికలలో సాంఘిక సేవలైన ఆరోగ్య, విద్యలకు కేటాయించిన ధనం పరిస్థితుల అవసరాలకు ఎంతో స్వల్పం. అందువల్ల మనకు ఆశయాలు, పథకాలు ఉన్నాయి కాని ఆచరణలోకి వచ్చే టప్పటికి తప్పిపోతున్నాం. ఆశాభంగం, నిరాశ నిస్పృహ చెందుతున్నాం. అయినా చక్కని ప్రారంభం మాత్రం అయిందనే చెప్పవచ్చు. మనకున్న అవకాశాల ద్వారానే మనం అభివృద్ధి సాధించుకోవాలి. వాళ్ళొక్కటే మార్గం తోస్తున్నది. అదేమంటే జాతీయస్థాయిలో సైనుంచి క్రిందిదాకా అందరూ ఐచ్చికంగా నిరాడంబరమైన జీవితం అలవర్చుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వాలు చేసే పనిని పూర్తి చేయటానికి సేవా కార్యక్రమాలు సాగించాలి."

గ్రామాలలో ఆరోగ్యాన్ని ఇంత వరకు నిర్లక్ష్యం చేశారని, భారత దేశం అనేక గ్రామాలలోనే ఉందని చెప్తూ ఆయన బస్తీలో ఉండే పౌరునికి లభించే వైద్య ఆరోగ్య సౌకర్యాన్ని అదేస్థాయిలో గ్రామ పౌరునికి కూడ లభించాలన్నారు. ప్రజారోగ్య పథకాలకు వైద్య చికిత్సకు కనీసం 2000 జనాభా కలిగేట్టుగా పెద్దగ్రామాలను కలపటం అవసరమన్నారు. ఈ మాదిరి గ్రామ కూటములు 22,015 ఏర్పాటు కావాలని ప్రస్తుతానికి దేశమంతా 5000 బ్లాకులుగా ఏర్పడిందని ఒక్కొక్క బ్లాకులో 60, 70 వేల జనాభా ఉంటారని చెప్పారు. ఒక్కొక్క బ్లాకులో ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని ఈ కేంద్రంలో ఇద్దరు వైద్యాధికారులు తగిన సిబ్బంది ఉంటుందన్నారు. ముమ్మందు 15, 20 వేల జనాభాతో ఉన్న బ్లాకులు ఏర్పాటు చేసి ఒక్కొక్క దానికి ఒక వైద్యాధికారిని ఏర్పాటు చేసే విషయం ఆలోచించవచ్చు అన్నారు. పట్టణాలలో పారిశ్రామిక కార్మికులకు లభ్యమయ్యే ఆరోగ్య సౌకర్యాలన్నీ గ్రామీణ కార్మికులకు కూడ ఏర్పడాలన్నారు. గ్రామాలలోని వైద్య సౌకర్య అవసరాన్ని నిరూపిస్తూ ఆయన 6000 జనాభాకు ఒక వైద్యుడు వొప్పున దేశానికి మొత్తం 80,000 వైద్యులున్నారని, ఇంకోసంవత్సర కాలంలో దేశంలోని 80 వైద్య కళాశాలలనుండి మరో 8000 కొత్తవైద్యులు వస్తారని అయితే జనాభా పెరిగినంతగా వైద్యుల సంఖ్య పెరగటం లేదని 1970—71 కల్లా మనకు అవసరమైన వైద్య ఆరోగ్య అధికారుల సంఖ్యలో సగం మాత్రం లభ్యం కాగలవన్నారు. అయినా దీనినిబట్టి ఈ వైద్య ఆరోగ్యభాగం అంతా గ్రామాలలో కూడ ఉన్నారని అనుకోకూడదన్నారు. ఉద్యోగ అవకాశాలు తగ్గిపోయిన వైద్యులు పెద్ద చిన్న పట్టణాలలో మూగుతున్నారు కాని ఇంకా ఆంధ్రదేశంలో అనేక గ్రామ ప్రాంతాలలో వైద్య సౌకర్యం అనే మాటే లేదన్నారు. 1964 డిసెంబరు కల్లా ఆంధ్ర ప్రదేశ్ 3.12 కోట్ల జనాభాకు 5,000 మంది రిజిస్టరు అయిన వైద్యులు ఉపయోగంలో ఉన్నారని దీనినిబట్టి అనలు సమస్య వైద్యుల కొరతకన్నా వైద్యులపంపిణీ అని ఋజువవుతున్నదన్నారు. ఎక్కడో ఘానా, నైజీరియా, ఇండోనీసియా, మలయాలాంటి దూరాభారపు దేశాలలో కష్టతరమైన పనులు నిర్వహించే సైనిక ఉద్యోగాలు అనేక మంది యువకులు పోతుండగా గ్రామ ప్రాంతాలకు పోరు అనుకోటం సబబు కాదని ఆంధ్ర వైద్య కళాశాలనుండి తయారైన వైద్యులు సేవాభావంతో తగినంతగా జీవనానికి సంపాదించుకుంటూ గ్రామాలలో సేవ చేసుకుంటున్నారని, అందువల్ల ఇంకా ఎక్కువగా గ్రామ ప్రాంతాలలో వారు వైద్య సేవ చేసేందుకు వారికి ప్రోత్సాహం, సహాయం చేయాలి అన్నారు. ఈ విషయంలో కలకత్తాలో స్వర్గీయ డా. బి. సి. రాయ్ చేసిన పనిని ప్రశంసించారు. గ్రామ వైద్య సేవకు వెళ్ళేవారికి ఆయన నెలకు 200 లు ఎక్కువ అలవెన్సు ఇచ్చారు అన్నారు. ఆంధ్ర ప్రభుత్వం కూడ ఈ విషయంలో ఒక అడుగు ముందు వేయాలి అని విజ్ఞప్తి చేస్తూ కొన్ని సూచనలు చేశారు.

జాతీయ ఆరోగ్యం గురించి ప్రస్తావిస్తూ ఆయన ఆంధ్ర దేశం బియ్యం ఎక్కువగా వండించినా పాలు, గుడు, మాంసం, కూరగాయలు మొదలైనవాటిలో మనకు కొరతే అన్నారు. అందువల్ల క్షయ, కుష్ఠు, వాపు, నీళ్లవిరోచనాలు, బంకవిరోచనాలు మన ప్రాంతంలో ఎక్కువగా ఉన్నాయని దానికి పుష్టికరమైన ఆహారం లేకపోవటమే కారణం అన్నారు. గ్రామాల్లో గొట్టపు బావులు ఏర్పాటు చేస్తే తప్ప నీటిలో పురుగు జబ్బులను నివారించలేమని అన్నారు. మందుల పరిశ్రమ విషయంలో 17 ఏండ్ల క్రిందట అన్నిటికీ విదేశీ దిగుమతులు మీద ఆధారపడి 12 కోట్ల రూపాయల ఖరీదు గల మందులు తయారయేవని ఇప్పుడు 80 కోట్ల రూపాయల పెట్టుబడితోసహా 90 కోట్ల రూపాయల మందులు తయారు చేస్తున్న భారీ పరిశ్రమ అయిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్న వైద్యులను ప్రైవేటు ప్రాక్టీసు చేయకుండా నివారించటం సముచితం అన్నారు. అమలు చేయటంలో వివేకం అంటూ మూసకూడదు అని హెచ్చరించారు.

శాస్త్రీయ భాష విషయం ప్రస్తావించి ఆధునిక వైద్య శాస్త్రం నేర్చుకోటానికి ఇంగ్లీషు భాషా జ్ఞానం తప్పదని, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా నవ్వేతరులవారు మాత్రం ఆ తరతీయ పద బాలాన్ని వాడుకుంటూ ప్రాంతీయ భాషలలో వైద్య శాస్త్రము చిక్కు నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

వైద్య కళాశాలలో విద్యార్థుల ప్రవేశానికి అందరికి ఒక పరీక్ష పెట్టాలనే ఆలోచన అంత మంచిది కాదని మూడు విశ్వవిద్యాలయ అధికారులు పరస్పర సంప్రదింపులద్వారా మూడు విశ్వవిద్యాలయాలలో సమానస్థాయి సాధించుకోటం సమంజసం అన్నారు. లేకపోతే పి. యు. సి. కోర్సు అయిన తరువాత విద్యార్థికి మరొక పరీక్ష కష్టంగా ఉంటుందన్నారు.

ఉన్నత వైద్య విద్య అభ్యసించటానికి కమిటీవారు సిఫార్సు చేసిన ఆ 6 ప్రాంతీయ ఉన్నత వైద్య కేంద్రాలలో హైదరాబాదుకూడా ఉండటం కారణం అన్నారు.

మీ టైరు అరిగిపోతే అది
టైర్‌సోల్స్
వారి ప్రత్యేక పద్ధతివల్ల
క్రొత్త టైరువలె
బాగుచేయబడును
ఫ్రెన్సటైర్
అండ రబ్బర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్
TYRESOLES HEALTH CENTRE
EP-ST-31

ఒరిస్సా మంత్రులపై ఆరోపణలు

రాజ్యసభలో చర్చించాలని ప్రతిపక్ష సభ్యుల సూచన

న్యూఢిల్లీ, మార్చి 6—ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రులు ఇద్దరిపైనా మైనూరు, బిహార్ మాజీ ముఖ్యమంత్రులపైనా, ఇద్దరి ఒరిస్సా సహాయ మంత్రులపైనా ఆరోపణలవిషయంలో ప్రధాన మంత్రి ప్రకటనపై చర్చకు అవకాశమివ్వాలని నేడు రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యులు విజ్ఞప్తి చేశారు.

ఈ చర్చకు అనుమతించాలని కోరుతూ 12 మంది సభ్యుల ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభాధ్యక్షుడు ఆమోదించారు. కాని ఇంకా చర్చకు తేదీ నిర్ణయించబడలేదు.

ఈ చర్చను వాయిదా వేయక వచ్చే వారంలో జరపాలని శ్రీ లోక్‌నాథ్ మిశ్రా (స్వతంత్ర) శ్రీ ఆర్. ఎస్. ఖండేకర్ (ఆర్. ఎస్. పి.) లు కూడా కోరారు.

—:o:—

సబ్‌ఇన్‌స్పెక్టర్ రక్షణకై కానిస్టేబుల్ కాల్పులు

కర్నూలు సమీపంలో సంఘటన

కర్నూలు, మార్చి 6—ఇక్కడికి అరవై మైళ్ల దూరంలో వున్న దేవన బండ గ్రామంలో గత గురువారంనాడు అల్లరిమూకలు ఒక పోలీసు సబ్—ఇన్స్పెక్టరును చుట్టు ముట్టి ఆయనపై అత్యాచారం చేయబోగా ఒక పోలీసు కానిస్టేబులు ఆ మూకలపై కాల్పులు జరిపి సబ్—ఇన్‌స్పెక్టరును రక్షించిన ఉదంతం ఇక్కడికి తెలియచేసింది.

పంచాయతీ సమితికి చెందిన రెండు పట్టాల వారి మధ్య పోట్లాట ప్రారంభ మయిందని, ఈ సమాచారం అందిన వెంటనే ఆ గ్రామానికి వెళ్లి పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నించిన సబ్—ఇన్‌స్పెక్టర్‌ను ఆ అల్లరి మూకలు చుట్టుముట్టి ఆయనపై అత్యాచారం జరుపబోగా ఒక పోలీసు కానిస్టేబులు కాల్పులు జరిపి ఆ పోలీసు ఇన్‌స్పెక్టరును కాపాడారని తెలుస్తోంది.

ఈ కొట్లాటలో కలిగిన గాయాలవలన ఒక వ్యక్తి తర్వాత ఆస్పత్రిలో మరణించారని తెలుస్తోంది. పోలీసు కానిస్టేబులు జరిపిన కాల్పుల వల్ల ఒకరికి గాయాలు తగిలాయి.

దేశాభివృద్ధికి విద్యుచ్ఛక్తి

పథకాలు అతి ముఖ్యం

భువరన్ విద్యుచ్ఛక్తి కేంద్రానికి ప్రారంభోత్సవంచేస్తూ ప్రధాని ప్రకటన

బరోడా, మార్చి 7: భారత దేశ పారిశ్రామిక వ్యవసాయాభివృద్ధిలో విద్యుచ్ఛక్తి ప్రాముఖ్యతి ఎంతో గలదని ప్రధాని శ్రీ శాస్త్రి నిన్న ఇక్కడి భువరన్ థెర్మల్ విద్యుత్కేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తూ పేర్కొన్నారు.

సంవూర్తిగా అమెరికా సహాయంతో 25 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించిన యీ ప్రాజెక్టుకు ప్రధాని ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి సహాయం చేసినందుకు ఆయన అమెరికా దేశానికి హృదయపూర్వకంగా కృతజ్ఞత తెలియజేశారు.

"మన ప్రణాళికలో నిర్దేశించదలుచుకొన్న పారిశ్రామిక వ్యవసాయ పథకాలు విజయవంతం కావాలంటే విద్యుచ్ఛక్తి పథకాలు విరివిగా అమలు జరపాలి" అని శ్రీ శాస్త్రి ప్రకటించారు.

ఈ థెర్మల్ కేంద్రం కాంబే గాస్ గనులకు 15 మైళ్ళదూరంలో వున్నది. దీని వలన గుజరాత్ రాష్ట్రంలోని విద్యుచ్ఛక్తి సరఫరా రెట్టింపవుతుంది.

దేశంలోని అత్యంత పెద్ద థెర్మల్ విద్యుత్కేంద్రాలలో యిది ఒకటి. అమెరికా దేశపు అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ ద్వారా యీ ప్రాజెక్టుకు అవసరమైన ఆర్థిక సహాయం జరుగుతుంది. విదేశ మారకపు అవసరాలకై 36లక్షల డాలర్లు, మరో 9కోట్ల రూపాయలు యీ సంస్థ అప్పుగా యిచ్చింది.

ఈ ప్రాజెక్టు నిర్మాణానికి సహాయం చేసినందుకుగాను అమెరికా ప్రభుత్వానికి ప్రధాని హృదయపూర్వక కృతజ్ఞత తెలుపుతూ భారతదేశం నిర్వహిస్తున్న పెద్ద పెద్ద ప్రణాళికలకు భువరన్ ఒక మచ్చుతునక అని ఆయన అన్నారు.

అమెరికా రాయబార కార్యాలయపు ఉప ప్రధానాధికారి శ్రీ జోసెఫ్ గ్రీన్ ప్రసంగిస్తూ, భారతదేశంలో 13 విద్యుత్కేంద్రాల నిర్మాణానికి అమెరికా ప్రభుత్వం సహాయం చేస్తున్నదని అన్నారు. భృతియ ప్రణాళికాంతానికి భారతదేశపు విద్యుచ్ఛక్తి పథకాలకు అమెరికా 57 కోట్ల రూపాయల మేరకు సహాయం చేసిందని ఆయన అన్నారు.

కేంద్ర విద్యుచ్ఛక్తి, నీటి పారుదలశాఖ మంత్రి శ్రీ కె. యల్. రావు ప్రసంగిస్తూ యీ ప్రాజెక్టును దామోదర్‌లోయ ప్రాజెక్టుతో పోల్చవచ్చునని చెప్పారు. అన్నీ అందుబాటులోవున్న విదేశాలలోనే యిటువంటి ప్రాజెక్టులు నిర్మించటానికి 3 సం.లు పడుతుందనీ, యీ ప్రాజెక్టును అంతకంటే త్వరితగతిని నిర్మించగలిగినందుకు మనం గర్వించాలనీ ఆయన అన్నారు.

గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బల్వంతరాయ్ మెహతా ప్రసంగిస్తూ, యీ ప్రాజెక్టుకు ఒక ప్రత్యేకత కలదనీ, ఒక బొగ్గు మటుకేగాక, నదీజలాయువును, నూనెను గూడ యిందులో ఉపయోగించవచ్చునని అన్నారు.

గుజరాత్ విద్యుచ్ఛక్తి సంస్థ అధ్యక్షుడు శ్రీ హెచ్. ఎం. పటేల్ ప్రసంగిస్తూ, యీ ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యం కావటానికి కేంద్ర శాఖ మందకొడితనపు విధానం కారణం అని విమర్శించారు. అదనపు ఖర్చుతో తెప్పించిన కొన్ని యంత్రాలను కస్టమ్స్ అధికారుల నిర్దాక్షిణ్యంగా కొంతకాలం నిలిపివేశారు అట్లాగే దిగుమతి లైసెన్సులకు దరఖాస్తులు పెడితే వాటిని తీరుబడిగా యివ్వటం జరిగింది. "దీనినిబట్టి త్వరితగతిని పనులు చేదామనే భావం మన అధికారులకు లేక పోవటం ఒక విశేషంగా కనబడుతుంది" అని శ్రీ పటేల్ అన్నారు.

—:o:—

న్యూఢిల్లీ, మార్చి 6: ప్రాచీన భారత దేశం ప్రసాదించిన విషయ సామగ్రి ఆధారంగా వైజ్ఞానిక పరిశోధన కొనసాగవలసిన అవసరాన్ని ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేడిక్కడ ఉద్ఘాటించారు.

ప్రాచీన విజ్ఞాన పరిశోధనాసంస్థ ఏర్పరిచిన సభలో ప్రసంగిస్తూ, ఆయన మైసూరు ప్రాంతంగా ఉన్నారు.

సభకుఅధ్యక్షత వహించినమంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ తమ ప్రసంగంలో ప్రాచీన సాహిత్యం చాలాచోట్ల మరుగునపడిపోయిందని అన్నారు.

"పద్మశ్రీ" నాగయ్యకు రాజధానిలో సన్మానం

"మహోన్నతుడు" అని ముఖ్యమంత్రి ప్రశంస

(ఆంధ్రపత్రిక విలేకరి) హైదరాబాద్, మార్చి 7: దక్షిణ భారత చలనచిత్ర నటుడు శ్రీ చిత్తూరు వి. నాగయ్యకు రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ 'పద్మశ్రీ' బిరుదును ఇచ్చి గౌరవించిన సందర్భంలో నిన్న ఇక్కడి ఆయనకు జరుపబడిన సభలలోని పలు సాంస్కృతికి సంస్థల తరఫున బ్రహ్మాండమైన సన్మానం జరిగింది.

రవీంద్ర భారతిలో ఏర్పాటయిన ఈ సన్మాన సభలో ప్రసంగిస్తూ శ్రీ నాగయ్య బహుముఖ ప్రజ్ఞాశాలి అని,ఉత్తమ సాంస్కృతిక పరుడు, సౌజన్యమూర్తి అని పలువురు వక్తలు అభిభాషించారు.

సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి "నటనలో ఎవరినీ తీసిపోని ప్రతిభాశాలి, మహా నటుడు అయిన శ్రీ నాగయ్యకు కేంద్ర ప్రభుత్వం ఈ బిరుదునిచ్చి సత్కరించడం చాలా సముచితంగా ఉన్నది. ఇందుకు ఆంధ్రులంతా గర్వించాలి" అన్నారు.

ప్రారంభంలో శ్రీ నాగయ్యను ఉరేగింపులో వేదపటువంతో జయ జయ ధ్వానాల మధ్య గౌరవపురస్సరంగా రవీంద్ర భారతికి ఆహ్వానించారు. వేదికవద్దకు ఆయనను శాస్త్రోక్తంగా తీసుకు వచ్చారు.

సన్మాన సంఘాధ్యక్షులు, రాష్ట్ర ఆర్థిక మంత్రి డాక్టర్. చెన్నారెడ్డి తమ స్వాగత ప్రసంగంలో చలన చిత్ర రంగంలో మాతన వికాసానికి కృషి చేసిన శ్రీ నాగయ్యకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ బిరుదు ఇచ్చినందుకు అభినందిస్తూ, కేంద్రం ఆంధ్రప్రదేశ్‌ను తద్వారా గుర్తించి సమగ్రంగా ఆలోచించి ఈ బిరుదు ఇచ్చినందుకు సంతోషాన్ని వెలిబుచ్చారు.

రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు ప్రసంగిస్తూ శ్రీ నాగయ్య ఉత్తమక నాకారుడనీ, ఇందుకు ఆయన ప్రతిభావంతంగా అభినయించి ప్రదర్శించిన భక్తపోతన, త్యాగరాజ వంటి పాత్రలే తార్కాణమనీ అన్నారు. చలన చిత్ర రంగంలో ఈయన చెప్పుకోదగిన చైతన్యాన్ని తీసుకొని రాగలిగారని ఆయన మహా యోగి అనీ అభివర్ణించారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తమ అధ్యక్ష ప్రసంగంలో శ్రీ నాగయ్యకు బిరుదు ఇచ్చి ఉచితరీతిని గౌరవించడం మొత్తం దక్షిణ దేశ ప్రజలంతా సంతోషించదగిన విషయమని అన్నారు.

"చరిత్రలో గొప్ప గొప్ప వ్యక్తుల జీవితాలను పీఠికరించి, ఆయా పాత్రలను చక్కగా అభినయించి ప్రజల హృదయాలను ఆయన ఆకర్షించారు. యువ దర్శకులకు, నటకులకు నిర్మాతలకు ఆయన ప్రోత్సాహం ఇచ్చారు. వారి ప్రతిభను, కీర్తి ప్రతిష్ఠలను ఇనుమడింపజేసేందుకు కేంద్రం వారికి ఈ బిరుదు ఇచ్చింది. ఆంధ్రులలో లలిత కళలలోను, నాట్య రంగంలోను, చలన చిత్ర పరిశ్రమలోను ఉన్న పద్మలను గుర్తించి, కేంద్రం ఈ విధంగా సన్మానించడం గర్వపడవలసినవిషయం. కేంద్రం ద్వారం వెంకటస్వామి నాయుడు గారికి, శ్రీ స్థానం నరసింహారావుగారికి వారి ప్రతిభకు గుర్తింపుగా 'పద్మశ్రీ' బిరుదును ఇచ్చింది. ఈ గౌరవం మన ఆంధ్రుడు శ్రీ నాగయ్యకు కలగడం మన అందరి అదృష్టం. ఈ సందర్భంలో వారిని ఈ విధంగా మనంగా సన్మానిస్తున్నందుకు నాకు బహుమానంగా ఉంది" అని ముఖ్య మంత్రి అన్నారు.

ప్రముఖ దర్శకుడు శ్రీ పి. పుల్లయ్య, కవి శ్రీ సి. నారాయణరెడ్డి కూడ శ్రీనాగయ్యను ప్రశంసిస్తూ మాట్లాడారు.

అనంతరం ముఖ్య మంత్రి శ్రీ నాగయ్యకు సన్మాన సంఘం తరఫున షీల్డులను బహూకరించారు.

సన్మాన సభ జయప్రదం కావాలని రాష్ట్రపతి రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుసేన్ కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి, కేంద్ర మంత్రులు శ్రీ నీలం సంజీవరెడ్డి, శ్రీ దామోదరం సంజీవయ్య, డాక్టర్ కె. ఎల్. రావు, రాష్ట్ర గవర్నర్ శ్రీ పట్టం తానుపిళ్ళై, కేరళ గవర్నరు శ్రీ పి.వి. గిరి, మైసూరు ముఖ్య మంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప, డాక్టర్ బెజవాడగోపాలరెడ్డి, హిందీ చిత్ర నటుడు శ్రీ దిలీప్‌కుమార్, శ్రీ పృథ్వీరాజ్ కపూర్, శ్రీ పి. వి. రాజమన్నార్, శ్రీ బి. నాగిరెడ్డి ప్రభృతులు పంపిన సందేశాలను శ్రీ కె. జగ్గయ్య చదివారు.

ప్రారంభంలో రాష్ట్ర అకాడమీల తరఫున ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘం (పెన్ క్లబ్ ఆంధ్రా జాతీయ సంఘం ఆంధ్ర నాట్య కళాపరిషత్, సెవెన్‌స్టార్స్ సిండికేట్, సినీరచయితల సంఘం, శ్రీ సారథీ స్టూడియోస్, ఆంధ్ర ప్రదేశ్ ఫిలిం వాణిజ్య మండలి మొదలయిన సంస్థల తరఫున శ్రీ నాగయ్యకు సన్మాన పత్రాలు సమర్పించి పుష్పమాలాంకృతులను గావించారు. మాతన వస్త్రాలను కూడ బహూకరించారు.

"నా జీవితమే చలనచిత్రం"

శ్రీ నాగయ్య సన్మానానికి కృతజ్ఞత తెలుపుతూ 'పద్మశ్రీ' బిరుదం తమకు లభించిందంటే, ఆ గౌరవం చలన చిత్ర రంగంలోని కళాకారులందరికీ చెందుతుందన్నారు.చలనచిత్ర కుటుంబానికి పెద్దగా తమను అందరి పక్షాన ఈ బిరుదాన్ని స్వీకరిస్తున్నామని శ్రీ నాగయ్య అన్నారు.

"నాజీవితమే ఒక చలన చిత్రం" అని ఆయన వ్యాఖ్యానించారు.

కాసేపు పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ ఎం. ఆనందం సన్మాన సంఘం తరఫున వందన సమర్పణ గావించారు.

—:o:—

న్యూఢిల్లీ, మార్చి 5—మూడు రోజుల పాటు జరుగనున్న హైకోర్టు ఉన్నత న్యాయమూర్తుల సమావేశం, చీఫ్ జస్టిస్ శ్రీ గజేంద్ర గాడ్‌కర్ అధ్యక్షతన యిక్కడ ప్రారంభమైంది.

కొండా స్వేచ్ఛా వాణిజ్య మండలం

ప్రధాని శాస్త్రి ప్రారంభోత్సవం

గాంధీగ్రామ (గుజరాత్) మార్చి 7: ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడి ఉదయం ఇక్కడికు ఎనిమిది మైళ్ళ దూరంలో కాండ్లాలో పున్న స్వేచ్ఛా వాణిజ్య మండలానికి ప్రారంభోత్సవం చేశారు.

గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బల్వంతరాయ్ మెహతా తోడురాగా శ్రీ శాస్త్రి అహ్మదాబాద్ నుంచి విమానంలో కాండ్లా చేరుకొన్నారు. పెక్కుమంది ప్రజలు, అధికారులు ఆయనకు అపూర్వ స్వాగత మిచ్చారు.

ప్రారంభోత్సవసభకు కేంద్ర మంత్రులు శ్రీ మనూభాయ్‌షా, శ్రీ రాజబహదూర్ మొదలైన ప్రముఖులు హాజరైనారు.

ఆరోగ్య మంత్రి హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

పత్రికలో గౌరవ పర్యటనగా పనిచేస్తున్నవారికి యిస్తున్న స్టైపెండ్సు బులుక్‌దే అని, దానిని రు. 120 నుండి 200 రూపాయలకు పెంచాలని సూచించారు.

పోస్టుగ్రాడ్యుయేటు చదువులకుయిస్తున్న స్టైపెండ్సును కూడ 200 రూపాయల నుండి 300 రూపాయలకు పెంచాలని సూచించారు. భారత వైద్యసంఘ ఆంధ్రశాఖవారు వైద్య, ఆరోగ్య పథకాలను అమలుపర్చటంలో ప్రభుత్వానికి సంపూర్ణమైన సహకారం సహాయం యివ్వగలదని హామీ యిచ్చారు డా. కె. సదాశివం వందన సమర్పణ చేశారు.

ఆంధ్రప్రదేశ్ నలుమూలలనుండి సుమారు 400 మందికిపైగా ప్రతినిధులు యీ మహాసభకు హాజరయ్యారు. అందులో డా. డి. గోవిందరెడ్డి, డా. వి. ఈశ్వరయ్య, డా. హార్డికర్, డా. టి. వి. ఎస్. చలపతిరావు (శాసన సభ్యుడు), మొదలగువారున్నారు.

ఆహ్వానసంఘ కార్యదర్శి డా. వి. అనంతరాం సంబేశాలు పలికారు. భారత అధ్యక్షులు డా. రాధాకృష్ణన్, ఉపాధ్యక్షులు జాకీర్ హుసేన్, గవర్నరు ఎం. అనంతశయనం అయ్యంగార్, ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి, మంత్రులు ఎ. పి. మల్లారెడ్డి, ఎం. ఎల్. ఆప్రారావు, కేంద్ర మంత్రులు డి. సంజీవయ్య, కె. రఘురామయ్య, బి. ఎస్. మూర్తి, కె. ఎల్. రావు మొదలగు ప్రముఖులు తమ సందేశాలను పంపారు. గత సంవత్సరం అధ్యక్షులు కర్నల్ సైన్‌చార్ ప్రారంభోత్సవం వరకు అధ్యక్షపీఠం అలంకరించి తరువాత మాట్లాడి అభ్యర్థనలు డా. ఎం. వి. కృష్ణారావుకు పదవిని అప్పజెప్పారు.

జయలక్ష్మీ యాత్రా [illegible]
రాజమండ్రి. స్టేషనరీ 19371
ప్రజల జ్యోతి పత్రికలు ఎలరి,
ఉత్తర జిల్లా యాత్ర
ఎలరి—[illegible]
25-4-65 న
రాజమండ్రి మరియు [illegible]
వివరములకు శ్రీ ఎం. వి. శాస్త్రి,
సీతంపేట, రాజమండ్రి.

పెద్దపేంగుపురంను పోగొట్టును
పెద్దపేగు రంగు కాదు అనుకోవడము ప్రమాదము అనేక జాగ్రత్తలు పాటించకపోతే చేయబడిన "శ్యామదాంతి" పెద్ద పేంగుపురంను శాశ్వతముగా నాటి పెద్దపేగు పరుపురంను మరి మార్గాలలో అపారణ శక్తి కలిగియున్నది. వెల: రూ. 10/—
SHYAM AYURVED BHAVAN
No. 114. P.O. Katri Sarai (Gaya)

దక్షిణ రైల్వే
మూడవతరగతి 2—టయర్ స్లీపర్ కోచులు ప్రవేశపెట్టుట
1965 మార్చి 20 తేదీ నుండి యీ క్రింద తెలుపబడిన రైళ్ళలో మూడవ తరగతి 2—టయర్ స్లీపర్ కోచి అదనముగా ప్రవేశపెట్టబడును.
(i) నం. 101/102 మద్రాస్ ఎగ్మూర్—అనేశ్వరం ఎక్స్‌ప్రెస్
(ii) నం. 113/114 మద్రాస్ ఎగ్మూర్—మధురై జనతా ఎక్స్‌ప్రెస్
(iii) నం. 85/86 బెంగుళూరుసిటీ—సికింద్రాబాద్ పాసింజర్లు
(iv) నం. 205/206 వాల్తేరు—పూరీ ఎక్స్‌ప్రెస్
(v) నం. 219/220 బెంగుళూరుసిటీ—మిరాజ్ పాసింజర్లు
(vii) నం. 165/166 కోయంబత్తూరు—రామేశ్వరం ఎక్స్‌ప్రెస్
2. ఇదివరకే పై బండ్లతో నడుపబడుచున్న 3—టయర్ స్లీపర్ కోచులు కాకుండా ఈ 16 బండ్లలు, 64 సీట్లుగల 2 టయర్ స్లీపర్‌కోచు, అదనముగా చేర్చబడుచున్నవి.
3. ప్రస్తుతపు నిబంధనల ప్రకారము రిజర్వేషన్ సదుపాయములు (స్లీపర్ & సీటింగ్ తప్ప తులు) చేసికొనవచ్చును.
చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు,

పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

[illegible]

Pt. Dev Dutt Shastri, Raj Jyothishi (A.P.) P.B. 86, Jullundur City.

ఆన్ని రకాల భీమాకు

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

మీ బరువును పరిశీలించుకోండి

	ఎత్తు అంగుళాలు (షోళ్లతో)	పౌన్లు	కి.గ్రా
సరియైన ఎత్తు మరియు బరువు పట్టీ పురుషులు: 25 సంవత్సరములు. అవి మించిన వారికి	62	124-133	56.3-60.3
	63	127-136	57.6-61.7
	64	130-140	58.9-63.5
	65	134-144	60.8-65.3
	66	137-147	62.2-66.7
	67	141-151	64.0-68.5
	68	145-156	65.8-70.8
	69	149-160	67 6-72.6
	70	153-164	69.4-74.4
	71	157-168	71.2-76.2
	72	161-173	73.0-78.5
	73	166-178	75.3-80.7
	74	171-184	77.6-83.5
	75	176-189	79.8-85.7

	ఎత్తు అంగుళాలు (షోళ్లతో)	పౌన్లు	కి గ్రా
సరియైన ఎత్తు మరియు బరువు పట్టీ స్త్రీలు: 25 సంవత్సరములు అవి మించిన వారికి	60	112-120	50.8-54.4
	61	114-122	51.7-55.3
	62	117-125	53.1-56.7
	63	120-128	54.4-58.1
	64	124-132	56.3-59.9
	65	127-135	57.6-61.2
	66	130-140	58.9-63.5
	67	134-144	60.8-65.3
	68	137-147	62.2-66 7
	69	141-151	64.0-68.5
	70	145-155	65.8-70.3
	71	148-158	67.1-71.7
	72	151-163	68.5-73.9

మీ బరువు వుండవలసిన దానికన్న ఎక్కువగా నున్నదా? అల్లాగయితే మీరు దానిని గురించి శ్రద్ధ వహించండి ఎందువలననగా అది మీ సుఖమును, రూపమును పాడు చేయుటయే గాక మీ ఆరోగ్యమును, ఆయుర్దాయమును కూడ భంగ పరచును

పన్నబడి నాజూకుగా నుండుటకు లిమిట్ తీసుకొనుట సురక్షితమగు, ఉత్తమమైన, ఆనందకరమగు మార్గము—బరువును తగ్గించుకొని, దానిని స్వాధీనములో నుంచుకొనుటకు అది పోషకత్వ సంపూర్ణ ఆహారము.

ఇతర వివరములకు ఈ క్రింది ఎడ్రసుకు వ్రాయండి:

సారాభాయి కెమికల్స్, పోస్ట్ బాక్స్ 1888, బొంబాయి 1.

shilpi sc 203 cel

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd. by Radha Krishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3. Editor: S. Sambhu Prasad. Phone; Vijayawada: 272 & 2660.

ఆఫ్రికన్ దేశాలకు ఆర్థిక సహాయం

భారతప్రభుత్వంచే ప్రత్యేక నిధి ఏర్పాటు

న్యూఢిల్లీ, మార్చి 6 : ఆసియా, ఆఫ్రికాలలోని బహుళ దేశాలకు సాంకేతిక, ఆర్థిక సహకారాన్నిఅందజేసేనిమిత్తం,20000000 రూపాయలతో భారత ప్రభుత్వం ఒక నిధిని ఏర్పాటు చేసినట్లు, అధికారవర్గాలద్వారా ఇక్కడ తెలియవచ్చింది.

ఆఫ్రికా—ఆసియన్ దేశాలకు వెళ్లే భారతీయ నిపుణులకు వేతనాలు, ప్రయాణ భత్యాలు మొదలైన వాటిని చెల్లించడానికి ఈ మొత్తాన్ని వినియోగిస్తారు. అదనపు తదితరమైన సాంకేతిక సహకారం కావాలని చెప్పు ఆఫ్రికన్ దేశాలు భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తున్నది. ఈ నిధి సహాయంతో, ఆఫ్రికన్ దేశాలలో పరిశ్రమల స్థాపనకుగల అవకాశాలను గురించి పరిశీలన జరుపుతారు.

రూ. 60,000,000 ల చెల్లుబడితో నాలుగు చక్కెర మిల్లులను స్థాపించే విషయాన్ని గురించి ఒక భారతీయ బృందం ప్రస్తుతం ఉగాండాలో పరిశీలన జరుపుతున్నది. ఈ చక్కెర మిల్లులలో భారత ప్రభుత్వం పెట్టుబడి కూడా వుంటుంది. భారత్ ఋణసహాయం రూపాయిభాతాలోనే వుండగలదట. (పి.టి.ఐ)

—:o:—

దేశ జనాభాలో 24 శాతం విద్యావంతులు

న్యూఢిల్లీ, మార్చి 6 : మనదేశం మొత్తం జనాభాలో 24 శాతం చదువుకున్నవారని 1961 జనాభా లెక్కలద్వారా తెలుస్తున్నట్లు విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా నిన్న రాజ్యసభలో చెప్పడించారు.

శ్రీ దివాన్ చమన్‌లాల్ ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ దేశజనాభాలో మాటికి నూరుమందిని అక్షరాస్యులను చేయడానికి అన్నంగా లేదని నిర్ణయించలేదని చెప్పారు.

దేశంలో కొన్ని ప్రాంతాలలో పాఠశాలలు, ఉపాధ్యాయులు తగినంతమంది లేరని, దీని వల్ల దేశమంతటా ప్రాథమికవిద్యా సౌకర్యాలు కల్పించలేకపోతున్నామని ఆయన అన్నారు.

కైరోలోని ఎమర్జెన్సీ పెరాటల్ గార్డెన్‌లో కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ షేక్ అబ్దుల్లా కాశ్మీర్ సమస్యను గురించి అరబ్ రిపబ్లిక్ అధికారి ఒకరికి వివరించారు —యు. పి. ఐ

పార్లమెంటు సభ్యులకు లేని హక్కు

న్యూఢిల్లీ, మార్చి 4 : పార్లమెంటు సభ్యులకన్న మిగిలిన వారందరూ సమ్మెలను గురించి ఆలోచించేహక్కు వలపతి శ్రీ మాకుం పింగ్ నిన్న లోక్‌సభలో అన్నారు.

తనకు అందే పార్లమెంటరీ నోటీసులు అన్నీ దాదాపు కైద్యులు, కార్మికులు, ఉపాధ్యాయులు, రేవు కార్మికుల సమ్మెలకు సంబంధించినట్టివే నని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు సమ్మెకు దిగవలదని విద్యామంత్రి శ్రీ చాగ్లా చేసిన విజ్ఞప్తిపై సభాపతి వ్యాఖ్యానిస్తూ అధ్యాపకులు సత్యాగ్రహాలను గురించి మాట్లాడడం చాలా పొరబాటని, ఉపాధ్యాయులే క్రమశిక్షణారాహిత్యంగా వున్నప్పుడు, పిల్లలలలో వారు క్రమశిక్షణను ఎలా పాటించగలరని ప్రశ్నించారు.

దేశమంతటా జీవితభీమా ఆఫీసర్ల నిరాహారదీక్ష

చట్టాలకు ఎల్. ఐ. సి. నుంచి ఆహ్వానం

సర్వీసు స్థితి గతుల పెంపుదల విషయంలో తమ కోర్కెలు ఆమోదింపబడేందుకు వత్తిడి చేయడానికై జీవిత భీమా సంస్థకు చెందిన ప్రథమశ్రేణి, డెవలప్‌మెంట్ ఆఫీసర్లు దేశమంతటా నిన్న నేడు నిరాహారదీక్ష సాగించారు.

న్యూఢిల్లీ, మార్చి 7 :

ఈవిధంగా మూకుమ్మడిగా నిరాహారదీక్ష జరపవలసిందిగా జీవితభీమాసంస్థ ఫీల్డ్ వర్కర్లు, జాతీయ సమస్యా పీఠపు నిచ్చింది.

వేతనం స్కేలుపై వార్షిక ఇంక్రిమెంట్లను ప్రవేశపెట్టాలని, కనుపుభత్యాన్ని జీవన వ్యయసూచితో ముడిపెట్టాలని ఈ సమస్యా కోరుతున్నది. ఇంటి అద్దె, వైద్య సౌకర్యాలు, వార్షిక బోనస్ కూడా నిరుకోరుతున్నారు.

కేంద్ర సమస్యా పీఠపునందుకొని ఢిల్లీలో నిన్న 400 మంది నిరాహారదీక్ష జరిపారు.

అలహాబాద్‌లో 40 మంది, అమృతసర్‌లో 63 మంది నిరాహారదీక్షలో పాల్గొన్నారు.

బందరులో

బందరు, మార్చి 7 : బందరులో కొంతమంది జీవితభీమా సంస్థ డెవలప్‌మెంటు ఆఫీసర్లు శ్రీ బి. జి. రావు నాయకత్వాన నిరాహారదీక్ష జరిపారు.

సీనియర్ డివిజనల్ మేనేజర్ శ్రీ టి. ఎస్. కృష్ణమూర్తి ఒక ప్రకటన చేస్తూ నిరాహారదీక్ష కూడదని, క్రమశిక్షణకు వ్యతిరేకమని అన్నారు.

గుడివాడలో

గుడివాడ, మార్చి 7 : గుడివాడ జీవితభీమా సంస్థ డెవలప్‌మెంటు ఆఫీసర్లు నిన్న మధ్యాహ్నంనుంచి నిరాహారదీక్ష ప్రారంభించారు. వారు నేటి మధ్యాహ్నం రెండు గంటలకు నిరాహారదీక్ష ముగిస్తారు.

తాడేపల్లిగూడెంలో

తాడేపల్లిగూడెం, మార్చి 7 : తాడేపల్లిగూడెంలోని ఎనిమిదిమంది జీవితభీమా డెవలప్‌మెంట్ ఆఫీసర్లు నిన్న మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభించిన నిరాహారదీక్ష నేటి మధ్యాహ్నం రెండు గంటలకు విరమించారు.

రెగ్యులర్ యింక్రిమెంట్లు, ఉద్యోగ భద్రత, బలవంతపు బదిలీలు చేయకపోవుట, మున్నగు కోర్కెలకై అందోళన చేస్తున్న లూ జీవితభీమా డెవలప్‌మెంట్ ఆఫీసర్లు యీనెల 9 వ తేదీ నుంచి తమ కార్యకలాపాలు బంద్ చేయ నిశ్చయించుకున్నట్లు వారి అధ్యక్షులు శ్రీ జాపూడి పురుషోత్తం ప్రకటించారు.

హైదరాబాద్

హైదరాబాద్ జీవిత భీమా ఫీల్డ్‌వర్కర్ల సంఘానికి చెందిన 26 మంది సభ్యులు జీవిత భీమా సంస్థ హైదరాబాద్ డివిజనల్ కార్యాలయం ముందు నిన్న 24 గంటలసేపు మౌనాచరించి నిరాహారదీక్ష జరిపారు.

సమాలోచనలకు పిలుపు

బొంబాయి, మార్చి 7: సర్వీసు స్థితి గతుల పెంపుదలను గురించి చర్చించడానికి ఫీల్డ్ ఆఫీసర్ల ప్రతినిధులను జీవితభీమా సంస్థ మేనేజ్‌మెంట్ ఆహ్వానించినదని జీవిత భీమా సంస్థ ఫీల్డ్‌వర్కర్ల సమస్యా అధ్యక్షుడు శ్రీ తుస్సిబోదా తెలిపారు.

ఈ సమావేశం సోమవారం ఢిల్లీలో జరుగుతుంది.

ఈ వివాదం పరిష్కారంకాని పక్షంలో మార్చి 9 వ తేదీనుంచి సమ్మె జరగగలదని జీవితభీమా సంస్థ ప్రథమశ్రేణి ఆఫీసర్ల సంఘం, ఫీల్డ్‌వర్కర్ల సమస్యా సంయుక్తంగా నోటీసు ఇచ్చినవి.

చైనాతో విభేదాలపట్ల రష్యాచూపుతున్న అతిజాగ్రత

మాస్కోసభలో వివిధ దేశాల ప్రతినిధుల విమర్శ

లండన్, మార్చి 6—

సిద్ధాంతి విభేదాలపై మాస్కోలో జరిగిన సమావేశంలో చైనా పట్ల "అతి జాగ్రత్తగా" వ్యవహరించినందుకు బహుశా ప్రతినిధివర్గంతోసహా పెక్కు కమ్యూనిస్టు ప్రతినిధివర్గాలు సోవియట్ పార్టీని తీవ్రంగా విమర్శించినట్లు మాస్కో నుంచి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది.

విశ్వ మాస్కోలో ముగిసిన ప్రపంచ కమ్యూనిస్టుపార్టీల సమావేశంలో భారత, ఆస్ట్రేలియా, అర్జెంటీనా ప్రతినిధులు సోవియట్ ముసాయిదా ప్రకటను పెకింగ్‌పై దెబ్బతీస్తున్న ప్రభావం స్వీకరించలేక పోయిందని అన్నారు.

మరీ ఎక్కువ నిగ్రహం వైఖరిని అవలంబించినట్లయితే అది చైనా—రష్యా విభేదాలను మరింత విస్తృతం చేయగలదని బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి హెచ్చరించినట్లు తెలుస్తున్నది.

ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల మధ్య సమైక్యాన్నికోరుతూ ఆరవ ఒప్పందం ముసాయిదాను రూపొందించడానికి 19 కమ్యూనిస్టుపార్టీల మాస్కో సమావేశం ఉద్దేశింపబడినది.

చైనా దానిని బలపరచే ఆసియాదేశాలు (ఉత్తర వియత్నాంతో సహా) ఈ సమావేశంలో పాల్గొనలేదు.

మొన్న పెకింగ్ రేడియో ప్రసారంచేసిన చైనా కమ్యూనిస్టు ప్రకటనలో శ్రీ క్రుశ్చేవ్ పిలిచిన అంతర్జాతీయ "తాత్కాలికసమావేశం" చైనా—రష్యా వివాదం కొనసాగుతుందని పేర్కొన్నది.

మాస్కో, మార్చి 6 : కమ్యూనిస్టుసమైక్యంపై 19 కమ్యూనిస్టుపార్టీల ప్రతినిధులు మధ్య చర్చలు నిన్నర్ధరాత్రి ఇక్కడపూర్తి అయిన నవసి సోవియట్ వార్తాసంస్థ "టాస్" తెలియజేసింది.

—:o:—

కామన్స్‌సభలో లేబర్ ప్రభుత్వం ఓటమి

లండన్, మార్చి 6 : హత్య నేరస్థులను ఉరి తీయకూడదు అనే బిల్లుకు సంబంధించిన ఓటింగ్‌లో, నాలుగు మాసాలుగా ప్రభుత్వంలో వున్న లేబర్ పార్టీ నిన్న కామన్స్ సభలో 8 ఓట్లు తేడాతో ఓటమిని పొందింది. ఈ బిల్లును ఒక స్థాయీ సంఘం పరిశీలన నుంచి మొత్తం కామన్స్ సభ ఎదుట పరిశీలనకు తేవాలనే కన్సర్వేటివ్ తీర్మానం (120-128) నెగ్గటంతో కన్సర్వేటివ్ సభ్యులు హర్షధ్వానాలు చేశారు. దీనితో లేబర్ పార్టీ రాజీనామా ఇవ్వనక్కర్లేదు.

తక్కువమంది యాత్రికులతో చక్కని సదుపాయములతో

26.4.65 నమూనా నిర్ధరణపాలుబడుమన్న

సంపూర్ణఉత్తరదేశయాత్రలో

వాల్లాసదలచారా? అయితే వెడ మీకు ప్రాయండి

ఆంధ్రా ట్రావెల్ సర్వీస్, గాంధీనగర్ విజయవాడ.3. ఫోను 2316

మలేసియా సమస్యపై శాంతి సంభాషణలు

బాంగ్‌కాక్‌లో జరిగే సూచన

కౌలాలంపూర్, మార్చి, 7 :

మలేసియా, ఇండోనేసియాల మధ్య శాంతి సంభాషణలు బాంగ్‌కాక్‌లో జరుగవచ్చునని ఇక్కడ తెలియవచ్చింది.

ఇండోనేసియా తన దిగ్బంధ విధానానికి సమర్థన చెప్పాలన్న భారత ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి విజ్ఞప్తిని అధికారులు ఈ సందర్భంలో పేర్కొంటూ త్వరలో జరుగనున్న చర్చలవల్ల ఉద్రిక్తత పడలగలదన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

అయితే ఇండోనేసియా మెత్తబడుతున్న వార్తలను ఇక్కడ జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు. జకార్తా ప్రభుత్వం చర్చలకు సిద్ధపడడానికి అది చైనా మద్దతును పూర్తిగా ఆశించటం, అవసరమైన కొన్ని పరకలను సంపాదించుకొనాలని భావించటం, సమితి నుంచి ఉపసంహరించుకొనటంవల్ల ఏకాకి కావడం కారణాలని అంటున్నారు.

ఇండోనేసియా అధ్యక్షుడు శ్రీ సుకర్నో మూత్రాశయ వ్యాధితో బాధపడడం మరొక కారణమని బ్రిటిష్ రక్షణదళాల ప్రధానాధికారి లార్డ్ మౌంట్‌బాటన్ పేర్కొన్నట్లు ఢిల్లీ నుంచి వచ్చిన వార్తలు తెలుపుతున్నవి.

జకార్తానుంచి నిర్దిష్టమైన ప్రతిపాదన ఏది వచ్చినా పరిశీలించడానికి మలేసియా ప్రధాని టుంకూ అబ్దుల్ రహమాన్ సిద్ధంగా ఉన్నారు. అయితే ఇండోనేసియా నాయకులతో ఇదివరలో సంభవించిన వాగ్వివాదాల దృష్ట్యా ఇప్పుడు, శాంతి చర్చలు జరిగినా అవి ద్వేషపూరితంగానే ఉంటాయని టుంకూ సలహా దారులు అంటున్నారు.

దిగ్బంధం అంతమొందగలదని టుంకూ ప్రగాఢంగా విశ్వసిస్తున్నారు. అయితే స్వతంత్ర మలేసియా సమస్యను జకార్తా ఆమోదించినప్పుడే ఇది సాధ్యమనికూడా ఆయన అభిప్రాయపడుతున్నారు.

ప్రస్తుతం తన సొంత సమస్యలను గురించి చర్చించుకొంటున్న మలేసియా పార్లమెంటు, 14 వేల పదాలుగల వాషింగ్టన్, శ్వేతపత్రం దృష్ట్యా అమెరికా చర్యలపట్ల మరింత పొడుబాలని వ్యక్తంచేయడానికి మొగ్గుచూపుతున్నది.

దక్షిణ వియత్నాంలో కమ్యూనిస్టు పాలనను ప్రవేశపెట్టడానికి ఉత్తర వియత్నాంకు శక్తివంతమైన ఆయుధాలను సమకూరుస్తున్న రష్యా, చైనాలను, హనోయ్ ప్రభుత్వాన్ని అమెరికా శ్వేతపత్రంలో ఖండించారు.

దాదాపు లక్షమంది చైనీయులకు రష్యా, చైనాల మద్దతు ఉన్నదని, ప్రపంచంలో అతి పెద్దదైన గూఢచారి వ్యవస్థ పోరాటం ఆ చైనీయులకి లభిస్తున్నదని శ్వేతపత్రంలో వాదించారు.

దక్షిణ వియత్నాంలోని వియట్‌కాంగ్ చైనీయుల సంఖ్య, వాలగు సంవత్సరాల క్రితం 20 వేలు ఉండేది. ఇప్పుడది 32 వేలకు పెరిగింది. దీనితోడు 60 నుంచి 80 వేల ఎరకు తిరిక వేళలో పనిచేసే గెరిల్లాలు ఉన్నారు. వారిదగ్గరనుంచి స్వాధీనం చేసుకున్న ఆయుధాలలో 57, 75 మిల్లిమీటర్ల రైఫిళ్లు, రాకెట్ ప్రయోగాల సాధనాలు, బహుళార్థ సాధక మరతుపాకులు ఉన్నాయి. ఒకవేళ ఎందర్భంలో వియట్‌కాంగ్‌లు అయిదు మైళ్ల దూరంనుంచి కాల్పులు జరిపే ఆయుధాన్ని కూడా ఉపయోగించారు.

ఇండోనేసియా గూఢచారి కార్యకలాపాలను గురించి తెలుసుకున్న మలేసియా పార్లమెంటు ప్రస్తుతం, ఉత్తర వియత్నాం గూఢచారి వ్యవస్థ విషయమై అమెరికా చేసిన వాదాన్ని గురించి పరిశీలన జరుపుతున్నది.



రజతోత్సవము

మిల్ స్టోర్స్ ప్రైవేట్ లిమిటెడ్.,
24. ఎల్లిస్ బ్రిడ్జ్ వీధి,
మద్రాసు - 1.

1940 నుండి 1965

నమ్మకమైన సేవలో 25 యేండ్లు నిండినవి

చిరస్మరణీయమైన ఈనాడు, మా పోషకులకు, శ్రేయోభిలాషులకు, అభిమానులకు, మిత్రులకు, మాకు వారందరు నేటి వరకు యిచ్చిన బలమైన ఆదరాభిమానములకు, మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియపరుచు వారి కందరికి, యికమీదకూడ యింతకంటె మెరుగ్గనగా సేవ చేయగలమని ప్రతిజ్ఞ తీసుకొనుచున్నాము.

ఇదివరకటివలనే యికమీదకూడా వారి సంపూర్ణ సహకారమును కొనుచుచున్నాము.

బ్రాంచీలు:

37, స్ట్రాండ్ రోడ్, కలకత్తా - 1. | 123 నారాయణ ధు వీధి., బొంబాయి 3. | 77. టౌన్ హాల్ రోడ్, మధురై. | 361. పాండి రోడ్, పట్టు పురం. | మాతరం 5 ఇండస్ట్రీస్, తంజావూరు

-Paramount